RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 36 | మంగళవారం 2 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



హైదరాబాద్

**నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారి పుట్టినరోజు సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. జవీ గారు శ్రీ వేముల వీరేశం గారికి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.**



## వర్షాభావంపై రైతులకు
# అవగాహన కల్పించాలి

- వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలి
- ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి ఆరా
- గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

2 లో..

వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో సమీక్ష జరిగింది. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభా వం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ఇచ్చారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. తక్కువ నీరు విని యోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు.




## నీట్ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు.. ఓఎంఆర్ విధానమే ఖరారు

నీట్–యూజీ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. జూన్ 21వ తేదీన జరగబోయే చీజుజు పున:పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష( విధానంలో నిర్వహించాలనే పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో పరీక్షను యథాతథంగా ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించాల్సి ఉంటు ందని స్పష్టం చేసింది.

2



## సుప్రీంకోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం..

దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్టు కేంద్ర న్యాయ శాఖ ప్రకటించింది. ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసిన పేర్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి.

2

## కొత్త పార్టీ యోచనలో
# అన్నామలై..



మాజీ ఐపీఎస్ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకోన్నా రంటూ ప్రచారం జరుగుతోంది. బీజేపీలో తన రాజకీయ భవిష్యత్తు విషయంలో ఆయన కొంతకాలంగా ఆలోచన చేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలుసుకునేందుకు ఆపాయింట్‌మెంట్ కోరారని, జూన్ 3వ తేదీ లోపు అన్నామలై ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీంతో అన్నామలై ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే దానిపై రాజకీయ వర్గాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

2

## ప్రజాసేవలో మరింత విజయవంతంగా
# ముందుకు సాగాలి





హైదరాబాద్ :–అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి జన్మదినం సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర =ఐదీ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, గౌరవ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, గౌరవ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ వేముల వీరేశం గారు ప్రజాసేవలో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.





2

### రాజకీయాల్లోకి ఎందుకు
## వచ్చానా.. అనిపిస్తోంది: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫోన్ మాత్రమే కాకుండా తన తల్లి, భార్య ఫోన్ నంబర్లను కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపించారు.

## ధాన్యం కొనుగోళ్లలో రేవంత్
# సర్కార్ విఫలం: రాంచందర్‌రావు

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొం టానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు.

2





2

## ఆంధ్రా నాయకులతోనే పంచాయితీ.. కవిత సంచలన వ్యాఖ్యలు

మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని తెలంగాణ రక్షణ సేన(టీఆర్‌ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు...

# వర్షాభావంపై రైతులకు అవగాహన కల్పించాలి

## వర్షపాతం, ఎల్‌నినో ప్రభావంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలి

## ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి ఆరా

## గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

## అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో సమీక్ష జరిగింది. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభా వం, ఇతర అంశాలపై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ఇచ్చారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటలపై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు.

### ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ఆరా

తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, పట్టణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆరోగ్య, హోమ్, హైడ్రా, విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పశ్చిమ బెంగాల్‌లో మంత్రివర్గ విస్తరణ..

## మంత్రులుగా 35మంది ప్రమాణస్వీకారం..

కోల్‌కతా: అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మంత్రివర్గాన్ని విస్తరించింది. ఈ రోజు (సోమవారం) 35 మంది బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతా లోని లోక్ భవన్‌లో గవర్నర్ ఆర్.ఎన్.రవి వారితో ప్రమాణం చేయించారు. అర్జున్ సింగ్, తపస్ రాయ్, శరద్వాత్ ముఖర్జీ, జగన్నాథ్ ఛటోపాధ్యాయ, శంకర్ ఘోష్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే స్వపన్ దాస్‌గుప్తా, దూద్ కుమార్ మోండల్, దీపక్ బర్మన్, మనోజ్ ఒరాన్, గౌరీ శంకర్ ఘోష్ సహా పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. దీంతో సీఎం సువేందు అధికారితో సహా పశ్చిమ బెంగాల్ కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 41కి చేరింది. రాష్ట్రంలో గరిష్ఠంగా 44 మంది మంత్రులు ఉండేందుకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 అవకాశం కల్పిస్తోంది. కాగా, ఏప్రిల్ నెలలో రెండు విడతల్లో జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఈ మేరకు కోల్‌కతాలో మే 9న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, నిసిత్ ప్రమాణిక్, అశోక్ కీర్తానియా, క్షుదీరామ్ టుడు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. వీరితో గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణస్వీకారం చేయించారు. తాజాగా మరో 35 మంది మంత్రులు బాధ్యతలు చేపట్టారు.

# నీట్ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు.. ఓఎంఆర్ విధానమే ఖరారు

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్-యూజీ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. జూన్ 21వ తేదీన జరగబోయే చీజుజు పున:పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష( విధానంలో నిర్వహించాలనే పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో పరీక్షను యథాతథంగా ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించాల్సి ఉంటు ందని స్పష్టం చేసింది. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు బెంచ్, పరీక్షా విధానాన్ని అకస్మాత్తుగా మార్చడం ఆచరణాత్మకంగా సాధ్యం కాదని పేర్కొంది. సమయాభావం, అలాగే పరీక్ష నిర్వహణ సంస్థ అయిన ఎన్‌టీఏ పై ఉన్న భారీ నిర్వహణ ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. పిటిషనర్లు, ముఖ్యంగా ఆర్‌జెడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌లో నీట్ పరీక్షలో సంస్కరణలు అవసరమని వాదించారు. పరీక్షను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడంతో పాటు, ప్రశ్నపత్రాల భద్రత కోసం ఎన్‌క్రిప్టెడ్ సిస్టమ్ ఉపయోగించాలని, అలాగే కృత్రిమ మేధస్సు ఆధారిత నిఘా వ్యవస్థలు అమలు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రస్తుత పరీక్ష నిర్వహణ సంస్థ చీూా స్థానంలో కొత్త స్వతంత్ర అథారిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషనర్ డిమాండ్ చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఈ దశలో తక్షణ మార్పులు అమలు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేస్తూ, రీఎగ్జామ్‌ను ఇప్పటికే ప్రకటించిన విధంగా ఓఎంఆర్ విధానంలోనే కొనసాగించాలని ఆదేశించింది. పరీక్షా వ్యవస్థలో విస్తృత సంస్కరణలు అవసరమని కోర్టు అంగీకరించినప్పటికీ, వాటిని అమలు చేయడానికి సమగ్ర విధానపరమైన పరిశీలన అవసరమని పేర్కొంది. ఈ కేసులో నీట్ పరీక్షా విధాన మార్పులపై సుదీర్ఘ విచారణను వేసవి సెలవుల అనంతరం చేపట్టాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో విద్యార్థులు, పరీక్షా వ్యవస్థపై దీర్ఘకాల ప్రభావం చూపే సంస్కరణలపై విస్తృతంగా చర్చ జరగనుంది.

# సుప్రీంకోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం..

ఢిల్లీఅన్వేషనేత్రం ప్రతినిధి

దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఐదుగురు కొత్త న్యాయమూర్తులను నియమించినట్టు కేంద్ర న్యాయ శాఖ ప్రకటించింది. ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసిన పేర్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న వారిలో నలుగురు వివిధ రాష్ట్రాల హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు కాగా, మరొకరు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది.కేంద్ర న్యాయశాఖ విడుదల చేసిన అధికారిక జాబితా ప్రకారం . సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందిన వారిలో జస్టిస్ చంద్రశేఖర్ (బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ షీల్ నాగు (పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ (మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ అరుణ్ పల్లి (జమ్మూ కశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), సుప్రీం కోర్టుకు చెందిన ప్రముఖ సీనియర్ మహిళా న్యాయవాది వి. మోహన ఉన్నారు.

# కొత్త పార్టీ యోచనలో అన్నామలై..!

చెన్నై:

మాజీ ఐపీఎస్ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకోన్నారంటూ ప్రచారం జరుగుతోంది. బీజేపీలో తన రాజకీయ భవిష్యత్తు విషయంలో ఆయన కొంతకాలంగా ఆలోచన చేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలుసుకునేందుకు అపాయింట్‌మెంట్ కోరారని, జూన్ 3వ తేదీ లోపు అన్నామలై ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీంతో అన్నామలై ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే దానిపై రాజకీయ వర్గాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

త్రిభాషా విధానానికి వ్యతిరేకం

మోదీ ప్రభుత్వం త్రిభాషా విధానంతో అన్నామలై విభేదిస్తున్నారు. ఈ మేరకు బహిరంగంగానే ఆయన ఇటీవల ఒక ట్వీట్ చేశారు. అప్పటి నుంచి ఆయన పార్టీలో కొనసాగే విషయంలో అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం తీవ్రమైంది. సోషల్ మీడియాలో చురుకుగా ఉంటే ఆయన సైతం ఈ ప్రచారాన్ని ఖండించ లేదు. దీంతో అన్నామలైపై వస్తున్న ఊహాగానాల్లో ఎంతో కొంత విషయం లేకపోలేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కొత్త పార్టీ యోచనలో...

మరోవైపు, అన్నామలై కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నారంటూ ఒక వార్తా కథనం వెలువడింది. 'మక్కల్ శక్తి ఇయకమ్మ' అనే పేరుతో పార్టీ ఉంటుందని ఆ కథనం పేర్కొంది. అయితే దీనిపై అధికారిక ధ్రువీకరణ మాత్రం లేదు. 2021 నుంచి 2025 వరకూ బీజేపీ తమిళనాడు అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై అట్టడుగు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేశారు. తద్వారా పార్టీలో ప్రముఖ నేతగా పేరు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. పార్టీ టిక్కెట్‌ను కూడా నిరాకరించి ప్రచారానికే పరిమితమయ్యారు. ప్రచారంలోనూ తనను పార్టీ దాదాపు దూరంగా ఉంచిందనే అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం కూడా జరిగింది. ఈ క్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడి అపాయింట్‌మెంట్ కోరడంతో జూన్ 3వ తేదీలోగా ఏదో ఒక కీలక నిర్ణయాన్ని అన్నామలై ప్రకటిస్తారనే ప్రచారం మరింత ఊపందుకుంది.

# నిరసనలకు సిద్ధం కండి..

## నేను వస్తున్నా: కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తాను జూన్ 6న భారత్‌కు రానున్నట్టు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సోమ వారం తెలిపారు. పరీక్ష నిర్వహణ లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతానని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక వీడియో రిలీజ్ చేశారు. ఢిల్లీలో చేపట్టనున్న ఈ నిరసనలో విద్యార్థులు, తన మద్దతుదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.'మనందరం ఏకమయ్యేందుకు టైమ్ వచ్చింది. రాజ్యాంగం చూపించిన దారిలో ముందుకు సాగుతూ శాంతియుత మార్గంలో గొంతెత్తాలి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి. కలిసికట్టుగా ముందడుగు వేస్తే వాళ్లు మన మాట వినకతప్పదు' అని చెప్పారు.'జూన్ 6న ఢిల్లీకి వద్దామని అనుకుంటున్నాను. ఎయిర్‌పోర్టుకు మీరం దరూ రావాలి. అక్కడి నుంచి మనం పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి శాంతియుత నిరసన కార్యక్రమం కోసం అనుమతి తీసుకుందాం. జంతర్‌మంతర్ వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపడదాము' అని చెప్పారు. పరీక్ష నిర్వహణలో లోపాలు, అవాంతరాల కారణంగా విద్యార్థులు ఆందోళనలో కూరుకుపోయారని అభిజీత్ అన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం: రాంచందర్‌రావు

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొం టానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. ఈరోజు (సోమవారం) ఢిల్లీ వేదికగా రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు.

### కాంగ్రెస్ సర్కార్ విఫలం..

ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

### ఢిల్లీలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తాం..

రేపు ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాం చందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు. బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌పై పెట్టిన పోస్టర్లకు.. పార్టీలో గ్రూప్ తగాదాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బీజేపీలో అంతర్గత కలహాలు సృష్టించాలనే ఈటలపై ఎవరో పోస్టర్లు పెట్టారని మండిపడ్డారు. పోస్టర్లు పెట్టిన వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంపై డీజీపీ, కమిషనర్‌కి ఫిర్యాదు చేశామని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# తెలంగాణలో పవన్ కళ్యాణ్ సభ పెట్టుకోవచ్చు: యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు అయిన తర్వాత తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతోందంటూ బీఆర్ఎస్ పార్టీపై ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తెలంగాణలో సభ పెట్టుకో వచ్చున్నారు. అయితే తెలంగాణను కించపరిస్తే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. చెట్టాపట్టాలు వేసుకున్నారని గుర్తు చేశారు. అలాంటి కేసీఆర్ ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్ వ్యతిరేకులను ఓడించేందుకు కేసీఆర్ అన్ని విధాల సహాయం చేశారని ఆరోపించారు.గత ఎన్నికల్లో తెలంగాణలో కూటమి పోటీ చేసిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి వచ్చినా ఇంకెవరు వచ్చినా తెలంగాణలో వచ్చేది తమ ప్రభుత్వమే అని ఆయన జోస్యం చెప్పారు. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయ లేదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. అలాంటి వాళ్లు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతల తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎండగట్టారు.

# ఆంధ్రా నాయకులతోనే పంచాయితీ.. కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశామని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు లేవు... ఆంధ్రా రాజకీయ నాయకులతోనే మన పంచాయితీ. ఆంధ్రా రాజకీయ నాయకుల ఏజెంట్ ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎక్కడ పడితే అక్కడ ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారు. తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. దాని వెనుక కుట్ర ఉంది' అని ఆరోపించారు.తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలని కవిత అన్నారు. 'మేం అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం. ఇక్కడ ఉన్న విగ్రహాలు కూల్చుతాం. తెలంగాణలో సెటిలర్స్ అంతా మావాళ్లే. రావచ్చు.. పోవచ్చు.. రొయ్యలు అమ్ముకోవచ్చు.. షూటింగ్‌లు చేసుకొని పోవచ్చు. సెక్రటేరియట్‌లో ఏపీ నాయకులు గంటె తిప్పుతామంటే ఊరుకోం. మేము టీఆర్ఎస్ 2.0 అని గుర్తు పెట్టుకోండి. మా విధానాల్లో వేలు పెడతాం.. మా అస్తిత్వాన్ని దెబ్బకొడతామంటే ఊరుకునేది లేదు' అని కవిత హెచ్చరించారు.



# రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా.. అనిపిస్తోంది: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

హైదరాబాద్:

సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫోన్ మాత్రమే కాకుండా తన తల్లి, భార్య ఫోన్ నంబర్లను కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపించారు. 'మీ భర్తతో మాట్లాడే విషయాలను వేరే వాళ్లు వింటే మీకు ఎలా ఉంటుంది?' అంటూ ఆయన ప్రశ్నించారు. తన తల్లి పెద్ద రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని పేర్కొన్న ఆయన.. కుటుంబ సభ్యుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడం బాధాకరమని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తమ కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపిందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. 'ఇంటికి వెళ్తే మా భార్య నన్ను తిడుతోంది. నీ వల్ల నా ఫోన్ కూడా ట్యాప్ చేశారని నా భార్య అడిగితే ఏం చెప్పలేకపో తున్నా' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి రావడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. 'బిజినెస్ చేసుకుంటూ ఉంటే బాగుండేది. రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానా అని ఇప్పుడు ఆలోచిస్తున్నా' అని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా చర్యలు చేపడతారనే నమ్మకం ఉందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు.

## శాంతి, స్వేచ్ఛ, సుభిక్షానికి ప్రతీకగా పావురాల ఆవిష్కరణ -- ప్రజాహృదయ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలుడా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్

మునుగోడు ఎమ్మెల్యే, ప్రజాహృదయ నాయకులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి జన్మదిన వేడుకల సందర్భంగా, లక్ష్మి రాజగోపాల్ రెడ్డి దంపతులకు శాంతి, స్వేచ్ఛ మరియు సుభిక్షానికి ప్రతీకలైన రెండు తెల్ల పావురాలను బహుకరించి వాటిని ఆకాశంలోకి ఎగురవేయడం జరిగింది.ఆ పావురాలు స్వేచ్ఛగా ఆకాశంలోకి ఎగురుతూ కనిపించడం మన సమాజం శాంతి, సామరస్యం, అభివృద్ధి వైపు మరింత ముందుకు సాగాలనే మన ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలిచింది. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాజగోపాల్ రెడ్డి గారు మరింత ఆయురారోగ్యాలతో, విజయాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకత్వాన్ని మరింత బలంగా కొనసాగించాలని కోరుకుంటున్నాను.







## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గౌరవ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం అన్న గారి జన్మదిన వేడుకలు..!!! వీరేశం అన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు ।



:ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేద ప్రజల గుండె చప్పుడు వేముల వీరేశం అన్న గారి జన్మదిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఆయురారోగ్యాలతో
అష్టశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇస్కిళ్ళ గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నా బర్త్ డే జరుపుకోవడం జరిగింది????????జై వీరన్న




# అణగారిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

## టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్

అణగారిన వర్గాలను ఆదుకోవడమే కాకుండా వారి అభ్యున్నతికి పాటుపడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ - బేగంపేటలోని ది ప్లాజా హోటల్‌లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.











ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన వంటి అంశాల్లో ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల బలోపేతం కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన వసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ సెల్ నాయకులు కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, గ్రామాలు, కాలనీలు, బస్తీల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి, సామాజిక న్యాయం సాధనకు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎంతో కీలకమైనదని, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సెల్ కార్యకలాపాలను మరింత విస్తరించి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండేలా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.అలాగే సర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటర్ల పేర్లు అక్రమంగా తొలగింపునకు గురికాకుండా చూడాలని ఆయన కోరారు.

**శాసించే స్థాయికి ఎస్సీలు ఎదగాలి : డాక్టర్ కవ్వంపల్లి**

రాజకీయరంగంలో శాసించే స్థాయికి దళితులు ఎదగాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎస్సీలు జనాభాపరంగా అధికంగా ఉన్నప్పటికీ ఐక్యత లేని కారణంగా ఆధిపత్యాన్ని చెలాయించలేకపోతున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. 12శాతం ఉన్న ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాలను శాసిస్తుండగా, 17.3 శాతం ఉన్న ఎస్సీలు ఎందుకు శాసించే స్థాయిని ప్రదర్శించ లేకపోతున్నామో,ఎందుకు శక్తివంతులం కాలేకపోతున్నామో ఆత్మావలోకనం చేసుకోవాలన్నారు.జీ హుజూర్ సంస్కృతిని నుంచి బయటపడి శాసించే స్థాయికి ఎస్సీలు ఎదగాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎస్సీలు మరింత శక్తివంతులుగా ఎదిగి సత్తా చాటాలన్నారు.ఈలోగా గ్రామ గ్రామాన తిరుగుతూ సభ్యత్వాలను ఎక్కువ సంఖ్యలో నమోదు చేయించాలన్నారు. తద్వారా ఎస్సీ విభాగాన్ని, కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చేందుకు దోహదపడాలన్నారు. ఎస్సీల్లో ఐక్యత కొరవడం శాపంగా మారిందని, కష్టాల్లో ఉన్న మనోళ్లను పట్టించుకోకపోవడం, మనవాళ్లుగా వారిని సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ముఖ్యంగా రాజకీయంలో ఎదగకుండా ఎస్సీ మహిళలను అణగదొక్కుతున్నామన్నారు. ఇప్పటికైనా మన వైఖరిలో మార్పు రావల్సిన అవసరం ఉందన్నారు.ఎస్సీలు సామాజి కంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటునందించాలన్నారు. అన్ని రంగాల్లోనూ మనవారిని ప్రోత్సహించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఎస్సీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లడం ఎంత ముఖ్యమో, కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చుడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఎస్సీ సెల్ కీలక పాత్ర పోషించాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంతో పాటు సామాజికంగా వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ విభాగం బలోపేతం, పార్టీ కార్యక్రమాల విస్తరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం వంటి అంశాలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.

ఈ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్ మందుల సూర్య కిరణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.



1/6/2026 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము ..
మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇదే మా ప్రేమపూర్వక ఆహ్వానం
ప్రారంభోత్సవ ఆఫర్ షర్ట్ పాయింట్ క్లాత్ ధర కేవలం 350 రూపాయలు మాత్రమేలి







స్కిల్స్ యూనివర్సిటీ విద్యార్థులకు మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగాలు
.11 మంది విద్యార్థులు మైక్రోసాఫ్ట్‌కు ఎంపిక..
.స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి గుర్తింపు.
.వచ్చే విద్యాసంవత్సరం నుంచి బీటెక్, బీఎస్సీ కోర్సుల ప్రారంభం..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# తేరుకోని ఇంధన సంక్షోభం



పశ్చిమాసియా ఉద్రిక్తతలతో తేరుకోని ఇంధన సంక్షోభం కొనసాగుతోంది. చమురు సంస్థలు నష్టాల పాలవుతున్నాయి. ఇంధన ధరలను ఎంత పెంచినా నష్టాలు భర్తీ కావడం లేదు. ఇంకా మరింత స్థాయిలో ఇంధన ధరలు పెంచితే కానీ చమురు సంస్థలు మనుగడ సాగించలేవని నివేదికలు చెబుతున్నాయి. ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పలుమార్లు సుమారు 7 శాతం వరకు పెంచింది. అయినప్పటికీ అంతర్జాతీయ ముడి చమురు ధరలకు తగ్గట్టు సరితూకం కావడం లేదు సరికదా, చమురు మార్కెటింగ్ కంపెనీలపై ఉన్న భారం కూడా అర్థవంతంగా తగ్గడం లేదు. అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ దేశంలో ద్రవ్యోల్బణ భారం సామాన్య ప్రజలపై పడకూడదనే ఉద్దేశంతో దేశంలోని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇండియన్ ఆయిల్ (ఐఒఎల్), భారత్ పెట్రోలియం(బిపిఒ) హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పిసిఎల్) పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి సిలిండర్లను తక్కువ ధరకు అమ్ముతున్నాయి. వినియోగదారులపై భారం పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సుమారు రూ. 14,000 కోట్ల వరకు ఎక్సయిజ్ సుంకాన్ని తగ్గించి కంపెనీలకు కొంత వెసులుబాటు కల్పించింది. అయినప్పటికీ అంతర్జాతీయ ధరలకు, దేశీయ రిటైల్ ధరలకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండడం వల్ల ఈ కంపెనీలు భారీగా నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరగడంతో ఈ కంపెనీలకు ప్రతిరోజూ రూ. 700 కోట్ల నుండి రూ. 800 కోట్ల వరకు నష్టాలు వస్తున్నాయి. కొన్ని సమయాల్లో లీటరుకు దాదాపు రూ. 14 నష్టంతో పెట్రోల్, రూ.18 నష్టంతో డీజిల్ విక్రయించాల్సివస్తోంది. ఈ నష్టాలను పూడ్చుకోవాలంటే ఇప్పటికి పెంచిన 7% (7.7 శాతం 8.8 శాతం) కాకుండా అదనంగా మరో 13% వరకు ఇంధన ధరలను పెంచితే కానీ చమురు కంపెనీలు స్థిరంగా ఉండవని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ చర్యలు తీసుకోవడం కష్టమే అయినా, అనిశ్చితిని తగ్గించడమే కాక, చమురు మార్కెటింగ్ కంపెనీల ఆర్థిక పరిస్థితికి కొంత వెసులుబాటు కలుగుతుందని పేర్కొంటున్నాయి. ఇంధన ధరలు అదుపులో ఉంచడానికి ఎక్సయిజ్ డ్యూటీని తగ్గించడమే కాకుండా, శుద్ధి చేసిన ఇంధనం ఎగుమతులపై తాత్కాలికంగా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. పొగాకురహిత సమాజం అవసరం అయితే ఇవి స్వల్పకాలిక ప్రయోజనం కలిగిస్తాయే తప్ప దీర్ఘకాలంపాటు దీన్ని కొనసాగించడం కష్టమే అవుతుంది. భారీ మొత్తంలో ఇంధన సబ్సిడీలు ఇవ్వడం వల్ల చివరికి ప్రభుత్వ ఖజానాపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుంది. ఆర్థిక వ్యవస్థలోని రవాణా, విమానయాన సేవలు, తయారీ రంగం, వ్యవసాయం, ఎరువులు వీటన్నిటికీ ఇంధన అవసరాల కోసం ఇతర దేశాల శిలాజ ఇంధనాల పైనే విపరీతంగా ఆధారపడవలసి వస్తోంది. అయితే ప్రస్తుతం ఈ కొరతలను దేశం అధిగమిస్తున్నప్పటికీ దీర్ఘకాలిక ప్రపంచ ఇంధన సంక్షోభం నుంచి బయటపడలేం అన్న సంగతి తెలిసిందే. అందువల్ల తప్పనిసరిగా మార్కెట్ ధరల పెరుగుదలను, సరఫరా కొరతను బట్టి వాస్తవమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోక తప్పదు. కేవలం సంక్షోభాల నుంచి బయటపడడమే కాక, భవిష్యత్తులో ఇంధన భద్రత ఎంతో సున్నితంగా, వివాదాస్పద రాజకీయాలతో ముడిపడి ఉండే ప్రపంచానికి దేశప్రజలను, ఆర్థిక వ్యవస్థను సిద్ధం చేయడమే ఇప్పుడు భారత్ ముందున్న పెద్ద సవాలు. హర్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ఇంధన సరఫరాలకు తీవ్ర ఆటంకాలు తప్పడం లేదు. ఈ దిగ్బంధనం ఎప్పుడు ముగుస్తుందో ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో భారత దేశ ఆర్థిక పరిస్థితిపై ఈ ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. రూపాయి విలువ మరింత చిక్కిపోతుందని ప్రపంచ ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయినాసరే భారత దేశ చమురు శుద్ధి కర్మాగారాలు చమురు సేకరణలో వైవిధ్యీకరణను అంటే రష్యా, వెనిజులా, అమెరికా, పశ్చిమాఫ్రికా దేశాల నుంచి చమురును సేకరిస్తుండడం ఆర్థికంగా నష్టమేనని చెబుతున్నారు. ఈ సూచనలను తేలికగా తీసుకోరాదు. ఈ హెచ్చరికలు నూతన ఇంధన శకానికి నాంది పలుకుతుంది. ఇందులో రాజకీయ దౌత్యం మాత్రమే కాకుండా, ఇంధన వనరులను సమర్ధంగా కాపాడుకోవడం, ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడడం, ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే శక్తి కలిగి ఉండడం అత్యంత కీలకం కానున్నాయి. ఇంధన సంక్షోభానికి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇంధనం పొదుపు పాటించాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని, బాధ్యతాయుతంగా ఇంధన వినియోగం జరగాలని, సాధ్యమైతే బయటకు వెళ్లకుండా ఇంటి దగ్గర నుంచే పనిచేసేలా ప్రోత్సహించాలని ప్రధాని మోడీ ఇటీవల సూచించిన సంగతి తెలిసిందే. ఈ విధమైన సూచనల ద్వారా ప్రజలను దీర్ఘకాలిక అనిశ్చితిని ఎదుర్కొనేలా సన్నద్ధం చేయడమవుతుందని భావిస్తున్నారు. ఈ విధమైన హెచ్చరిక చేయడం కొన్నేళ్ల క్రితం అసాధారణంగా ఉండేది. కానీ నేడు ఇది ఆచరణాత్మకంగా కనిపిస్తోంది. గత దశాబ్ద కాలంలో అనేక ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే భారతదేశం ద్రవ్యోల్బణాన్ని సమర్థవంతంగా అదుపులో ఉంచగలిగింది. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పటికీ, ప్రభుత్వం సకాలంలో దిగుమతి సుంకాలు, సబ్సిడీల తగ్గింపు, ఆర్‌బిఐ వడ్డీ రేట్లపెంపు వంటి చర్యలవల్ల నిత్యావసరాల ధరలు అదుపులో ఉన్నాయి. పెట్రోలియం ధరలు పరిమితంగా పెరిగినప్పటికీ, తీవ్రమైన ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల) రాకుండా చూసేందుకు కొంత అవకాశం కల్పించబడింది. కానీ ఇప్పుడు ఇంధన ధరలు అమాంతంగా పెరిగిపోతుండడంతో ఏం చేయాలన్న ఆలోచనలో పడింది.

# మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

## ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ొ% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హెూండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హెూండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హెూండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

## వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. ”ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి.” అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

## కాగితం విలాస వస్తువు కాదు

## తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



అన్వేషనేత్రం

# మైనంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఘన ప్రారంభం



**దేవరకొండ/ నల్లగొండ,జూన్ 1( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మైనంపల్లి గ్రామంలో నేడు ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ కొర్ర రాం సింగ్ నాయక్ చేతుల మీదుగా ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారుల సమక్షంలో ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కృషితో గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం ఆనందంగా ఉందన్నారు.సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే బాలు నాయక్ నిరంతరం సహకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, లబ్ధిదారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో 46 ఫిర్యాదులు స్వీకరణ

## త్వరితగతిన పరిష్కారానికి అధికారులకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలు



**నల్లగొండ,జూన్ 1( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 46 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ స్వయంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో నేరుగా మాట్లాడారు. సమస్యలను చట్టప్రకారం త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల విచారణలో జాప్యం లేకుండా అవసరమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో మాట్లాడిన ఎస్పీ, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అందిన ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# కీబోర్డ్ స్వరాలతో ప్రపంచ రికార్డు..

## జోసఫ్ ప్రిన్స్‌కు గిన్నిస్ గుర్తింపు

## రామన్నపేట యువకుడి అరుదైన ఘనత..కుటుంబ సభ్యులు, చర్చి ప్రతినిధుల అభినందనలు

**రామన్నపేట/నల్లగొండ,జూన్ 1 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**


యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన బాదే విజయ్–లీల దంపతుల కుమారుడు బాదే జోసఫ్ ప్రిన్స్ ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఆడిటోరియంలో ఫిబ్రవరి 26న హల్లెల్ మ్యూజిక్ స్కూల్ నిర్వహించిన 'గిన్నిస్ అచీవర్స్ మీట్'లో ఆయన ఈ ఘనతను అందుకున్నాడు.



ఈ కార్యక్రమంలో ప్రపంచంలోని 22 దేశాల నుంచి సుమారు 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. గంటలపాటు నిరంతరాయంగా కీబోర్డ్ వాయిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థుల్లో ఎంపికైన 777 మందికి ప్రపంచ రికార్డు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ చైర్మన్ అగస్టీన్ దాదంగి జోసఫ్ ప్రిన్స్‌కు సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. జోసఫ్ ప్రిన్స్ సాధించిన విజయంపై లైఫ్ ఎడిఫైర్స్ చర్చి వ్యవస్థాపకుడు జోనాతన్, సంఘ సభ్యులు, కుటుంబ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. పెద్దనాన్న బాదే శ్రీనివాస్, పెద్దమ్మ ధనమ్మ, అక్క బాదే దీక్షిత, అన్న బాదే అజయ్ కుమార్‌తో పాటు బంధువులు, స్నేహితులు ఆయనను అభినందించారు. లండన్ నుంచి వచ్చిన అక్క దీక్షిత, పోటీల్లో తమ్ముడు ప్రతిభను ప్రత్యక్షంగా వీక్షించి ఆనందం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ రికార్డులు సాధించాలని ఆకాంక్షించింది. ఈ సందర్భంగా జోసఫ్ ప్రిన్స్ మాట్లాడుతూ, "చిన్నప్పటి నుంచే కీబోర్డ్ నేర్చుకునేందుకు ప్రోత్సహించిన మా తల్లిదండ్రులు, మా సంఘ కాపరి జోనాతన్ గారికి కృతజ్ఞతలు. వారి ప్రోత్సాహంతోనే ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించగలిగాను. ఈ గుర్తింపు నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని తెలిపారు. జోసఫ్ ప్రిన్స్ విజయంపై గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# తుంగతుర్తి శాసనసభ్యులు గౌ శ్రీ మందుల సామేలు

గారి తేది: 02.06.2026 మంగళ వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.




1. ఉదయం 8:30 గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తుంగతుర్తి, యందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పురస్కరించుకొని జాతీయ పతాక ఆవిష్కరణ గావించుటలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ౹ాూజూ చైర్మన్లు ,డైరెక్టర్లు, సేవాదళ్,×చీఖజ,చీూఖ×సోషల్ మీడియా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వీ౹ాూ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

# చిన్న, మధ్యతరహా పత్రికల ప్రకటన బిల్లుల పెండింగ్ సమస్యపై వినతిపత్రం



మన సంఘం తరపున గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ శాసనసభ పక్ష నాయకులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారిని ముగ్దమ్ భవన్‌లో కలిసి చిన్న, మధ్యతరహా పత్రికల ప్రకటన బిల్లుల పెండింగ్ సమస్యపై వినతిపత్రం అందజేశాము. గత 30 నెలలుగా ప్రకటన బిల్లులు విడుదల కాకపోవడం, అలాగే ఆర్థిక శాఖలో మరో ఐదు నెలల బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల పత్రికా సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లాము. కనీసం ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల బిల్లులైనా వెంటనే విడుదల చేసేలా ఆర్థిక శాఖ మంత్రి గారితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరాము. దీనిపై శ్రీ కూనంనేని సాంబశివరావు గారు సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్య తన దృష్టిలో ఉందని, ఆర్థిక శాఖ మంత్రి గారితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలు చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గతంలో అసెంబ్లీ సమావేశాలు సహా పలు వేదికలలో ప్రస్తావించిన విషయాన్ని ఈ సందర్భంగా మన అధ్యక్షుడు యూసుఫ్ బాబు గుర్తు చేసి కృతజ్ఞతలు తెలుపగా భవిష్యత్తులో కూడా జర్నలిస్టులు, చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామని సాంబశివరావు గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు గారు,ప్రధాన కార్యదర్శి అశోక్ గారు ఉపాధ్యక్షులు గోళ్ళరమేష్ గారు, ఆగస్టిన్ గారు తదితర సంఘ నాయకులు, నేను పాల్గొన్నారు.



ఈరోజు 01 జూన్ 2026 న హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ శ్రీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన టీపీసీసీ ౹ాజ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధికార ప్రతినిధి నియామక పత్రాన్ని పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి నుండి స్వీకరించిన డా . ఆరెపల్లి రాజేందర్ గారు.




హైదరాబాద్ :-

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి జన్మదినం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల ఆశీస్సులు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని విజయవంతం చేయండి



తెలంగాణ ప్రజల ఉద్యమం.. కాంగ్రెస్ పార్టీ చొరవ.. సోనియమ్మ దయ వల్ల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండావిష్కరణలు చేయనుంది. అందులో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనూ ఉప్పల్ లో జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నాం. కావున పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, మహిళా,ఎస్ .సి .సెల్ ,ఓబిసి సెల్ ,యువజన, ఎన్ఎస్ యుఐ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.సమయం: మంగళవారం 2/6/2026 ఉదయం 9గంటలకు

వేదిక: ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్

మీ..

మందుముల పరమేశ్వర్ రెడ్డి,

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

# వేముల వీరేశం గారి జన్మదిన వేడుకలు





**హైదరాబాద్**

ప్రభుత్వ విప్ ఒ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి జన్మదిన వేడుకలు పెద్ద అంబర్‌పేటలోని నిధి కన్వెన్షన్ హాల్‌లో అభిమానులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.తెలంగాణ నలుమూలల నుండి అశేష జనవాహిని తరలివచ్చి జన నాయకుడి పుట్టినరోజు సంబరాలలో పలుపంచుకొని సంతోషంతో



ఉల్లాసంతో చిందులు వేశారు ఇంత మంది ప్రజలు తరిలి రావడం అక్కడ ఉన్న నాయకులు అదికారులు అచర్య పోయారు ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య గారు, మిర్యాలగూడ ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్ గారు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి గారు, శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు, శ్రీ మువ్వా విజయ్ బాబు గారు, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత గారు తదితరులు పాల్గొని శ్రీ వేముల వీరేశం గారికి జన్మదిన. శుభాకాంక్షలు తెలియజేశారు.



# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన నామ బ్రదర్స్



సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :01 (అన్వేషనేత్రం): ఫిబ్రవరి 2, 2026 న హైదరాబాద్ లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కీబోర్డ్ వాయిద్యం పోటీలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో 22 దేశాలనుండి 2, 000 మంది పాల్గొని కీబోర్డ్ వాయిద్యాకారులు గంటపాటు ఆగకుండా కీబోర్డ్ వాయిస్తూ పాల్గొన్నారు. అందులో కీబోర్డ్ వాయించడంలో 777 విద్యార్థులు ఎంపిక అయినారు. ఇందులో మిర్యాలగూడ కు చెందిన నామ జాషువ, వసంత కుమారులు నామ క్లేమెంట్, నామ క్లేమ్మి అత్యుత్తమ ప్రతిభ కనపరచడంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించినారు. ఎంపిక అయిన చిన్నారులను హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టీన్ దండింగి గారు హైదరాబాద్లో విక్టోరియా ఆడిటోరియమ్, గచ్చిబౌలి లో గిన్నిస్ అచీవర్స్ మీట్ లో సర్టిఫికెట్లు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బందువులు, సన్నిహితులు చిన్నారులను అభినందించారు.

# యువత స్వశక్తితో తో ఎదగాలి

## ఘనంగా రాయల్ కార్ వాష్ షోరూం ప్రారంభం

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి





సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :01 (అన్వేషనేత్రం):

నేటి సమాజంలో యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా వారే స్వశక్తితో ఎదగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి న్యూ మార్కెట్ రోడ్డు అంబేద్కర్ నగర్ చౌరస్తాలో రాయల్ కార్ వాష్ షోరూమ్ ను నిర్వాహకులు ఎండి హరీష్ ఎన్ శ్రీనివాసులతో కలిసి వారు ఘనంగా ప్రారంభించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే న్యూ మార్కెట్ అంబేద్కర్ రోడ్డు చౌరస్తాలోని రాయల్ కార్ వాష్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం రోజు వారు ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణిస్తూ వారి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని వారు అన్నారు అదేవిధంగా నిర్వాహకులు హరీష్ శ్రీనివాసులు ఎంతో అనుభవంతో ఈ వాష్ షోరూమ్ ను ప్రారంభించి ఇలాంటి షోరూమ్ లో పదిమందికి ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ ఉండటం ఎంతో గర్వకారణం అని వారు అన్నారు. అదేవిధంగా ఈ పోటీ ప్రపంచంలో ఎంతో నైపుణ్యమైన పనులను ముందుకు కొనసాగిస్తూ టెక్నికల్ గా అన్ని రంగాల్లో ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ ఆలీ, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోరిశెట్టి లక్షాది, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, కొనతం రాజేష్ రెడ్డి, ఫరూక్, నాయకులు మద్దేబోయిన శ్రీనివాస్,మద్దేబోయిన తిరుమలేష్, బండారు వెంకన్న, కొత్తపల్లి వెంకన్న, నబి ఖాన్, అఖిల్, మథిన్, సైదా ఖాన్, నిర్వాహకులు ఎండి హిరీష్, ఎండి ఆదిఫ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డులు ప్రతిభ చాటిన తల్లి కూతుర్లు

సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :01 (అన్వేషణేత్రం):

22 దేశాల నుండి 2000 మంది కీబోర్డ్ కళాకారులు ఆధ్వర్యంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో జిల్లా కేంద్రానికి చెందిన తల్లి కూతుర్లు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం హైదరాబాదులోని గచ్చిబౌలి లోగల విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్ అచ్చివర్స్ మీట్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డులో



పోటీలు ప్రతిభ కనబరిచిన పట్టణానికి చెందిన ఆదిముల్ల సంధ్య ఆమె చిన్న కూతురు జెస్సికా కు ఆ సంస్థ వ్యవస్థాపకులు ఆగస్టిన్ దండంగి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఫిబ్రవరి రెండో తారీఖున 22 దేశాల నుండి 2000మంది కీబోర్డ్ వాయిదా కారులు ప్రతిభ చూపగా 777 మంది కళాకారుల్ని ఎంపిక చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతిభను వెలికి తీసేలా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయం అన్నారు. ప్రతిభను ప్రోత్సహించేలా సహకరించిన భర్త( ఏ సి టి ఓ) ఆదిముల్ల వెంకటేశం సహకారం ఎంతో ఉందని ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డులు బాధ్యతను పెంచడంతోపాటు ఉత్సాహాన్ని ఇస్తున్నాయని భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచేలా ప్రేరణ పొందుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జెస్సికా సంధ్య లకు పట్టణ ప్రముఖులు ప్రతి ఒక్కరు అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## కలెక్టర్‌తో కలిసి గృహప్రవేశాల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్











దేవరకొండ/ నల్లగొండ,జూన్ 1( అన్వేషనేత్రం ప్రతినిధి )

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. దేవరకొండ మండలంలోని శక్రు తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలకు హామీలు ఇచ్చి అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళు అందించే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని బాలు నాయక్ తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత నివాస భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

## రాష్ట్రంలో తడిసిన ధాన్యానికి పూర్తి మద్దతు ధర

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :01 (అన్వేషనేత్రం ):

రైతులు పండించిన ధాన్యాన్ని గింజ లేకుండా పూర్తిస్థాయిలో పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పత్రికా విలేఖరుల సమావేశం లో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తూ మద్దతు ధరకు కొనుగోళ్లు చేపడుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అదనపు సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. జిల్లాలో 71 రైస్ మిల్లులను కొనుగోలు కేంద్రాలకు అనుసంధానం చేయగా, మరో 22 మిల్లులను అదనంగా ధాన్యం సేకరణకు సిద్ధం చేసినట్లు వివరించారు. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా కూలీల కొరత ఏర్పడటంతో ధాన్యం ఎగుమతులు, దిగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని మంత్రి తెలిపారు. అయినప్పటికీ రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. లారీల




కొరతను అధిగమించేందుకు పోలీసు శాఖ సహకారంతో ఇసుక, సిమెంటు ఇతర అవసరాలకు వినియోగిస్తున్న లారీలను ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది కలుగకుండా రవాణాకు మళ్లించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పంట సీజన్‌లో అత్యధిక స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత రాష్ట్రానికి దక్కిందన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరతో కొనుగోలు చేశామని చెప్పారు. రైతుల ఖాతాల్లో కొనుగోలు చేసిన 48 నుండి 72 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. భారతదేశంలో యాసంగి వరి ధాన్యంలో 63 శాతం తెలంగాణ నుంచే సరఫరా అవుతోందని, వరి ఉత్పత్తి, కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం



దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని జూన్ 4 నాటికి పూర్తిగా తరలించి కొనుగోలు ప్రక్రియను ముగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీఓవేణుమాధవరావు, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఏపీఎం లక్ష్మి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వై. చామంతి-నరేష్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మా పొట్టకొట్టొద్దు సార్ అంటూ కలెక్టర్‌కు ఆటో కార్మికుల వినతి





నల్లగొండ,జూన్ 1( అన్వేషనేత్రం ప్రతినిధి ) :

ఉచిత బస్సు ప్రయాణ పథకం,బైక్ టాక్సీ యాప్‌ల ప్రభావంతో జీవనోపాధి దెబ్బతింటోందని నల్లగొండ పట్టణ ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాలను రోడ్డున పడేయొద్దంటూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు వినతిపత్రం సమర్పించారు.

పట్టణంలో సుమారు ఐదు వేల మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోసం ఆటోలపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. ఇదే సమయంలో రాపిడో, ఓలా వంటి బైక్ టాక్సీ సేవల కారణంగా ఆటోలకు వచ్చే ప్రయాణికులు మరింత తగ్గిపోయారని ఆరోపించారు. "రోజంతా ఆటో తిప్పినా డీజిల్, గ్యాస్ ఖర్చులు కూడా రావడం లేదు. ఇంటికి వెళ్లి పిల్లల ముఖాలు చూడలేని పరిస్థితి ఏర్పడింది" అంటూ పలువురు డ్రైవర్లు కలెక్టర్ ఎదుటే వాపోయారు. పెరిగిన ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని స్థానిక కనీస ఆటో ఛార్జీని రూ.30గా నిర్ణయించి అధికారిక అనుమతి ఇవ్వాలని కోరారు. బైక్ టాక్సీల నియంత్రణపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆటో జేఏసీ నాయకులు మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో:కలగొని యాదగిరి గౌడ్ (నల్లగొండ జిల్లా అధ్యక్షుడు), యాదయ్య (బస్టాండ్ అధ్యక్షుడు), లింగరాజు, సలాం వెంకటేశం, హనుమంతు నాయక్ (చౌరస్తా అడ్డా అధ్యక్షుడు), బాబా మతీన్, చాగంటి రాములు, ముచ్చర్ల రవి, డి. వెంకటేష్, రాము (రైల్వే స్టేషన్ నాయకుడు) ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణి దరఖాస్తులు 103

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :01 (అన్వేషనేత్రం):

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని





సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 57 దరఖాస్తులు, డీపీఓ 6, మున్సిపాలిటీ 6, డిడబ్ల్యుఓ 4, మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 103 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఏవో, డిఎంహెచ్ఓ వెంకటరమణ,డి ఇ ఓ అశోక్, డి సి ఓ ప్రవీణ్, డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, ఎస్ సి సంక్షేమ అధికారి దయానందరాణి ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.



# కూకట్‌పల్లి అభివృద్ధిపై వాస్తవాలు మాట్లాడాలి -- కాంగ్రెస్ యువనాయకుడు శివ

కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ వాస్తవాలను గుర్తించి మాట్లాడాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు శివ పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ప్రతి అభివృద్ధిని ఎమ్మెల్యే గారి ఖాతాలో వేసుకున్న నాయకులు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధిని ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూకట్‌పల్లి నియోజకవర్గంలో వంద పడకల ఆస్పత్రి ల్యాండ్ కన్వర్షన్ పూర్తై పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అలాగే ఆర్టీఏ ఆఫీస్ ఏర్పాటు, వై జంక్షన్ ఫ్లైఓవర్, అండర్‌పాస్‌లు, జేఎన్టీయూ స్కైవాక్ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం పథకం, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పూర్తి వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ప్రజలకు అందుతున్నాయని అన్నారు. అమృతనగర్ తాండా ప్రజలకు ఇళ్ల పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదానికి నిదర్శనమని తెలిపారు.ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్ పేరుతో ఎన్నికల సమయంలో హడావుడి చేసి, కనీసం పనులు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. అలాగే కెపిహెచ్బి కమ్యూనిటీ హాల్‌ను ఎన్నిసార్లు సందర్శించినా ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయలేకపోయారని పేర్కొన్నారు. నిరుద్యోగులు, ఉద్యమకారులకు కూడా గత ప్రభుత్వం న్యాయం చేయలేకపోయిందన్నారు.ప్రజా వినియోగార్థం ఉంచిన ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కులు, రోడ్డు సైడ్ భూములు గత ప్రభుత్వ హయాంలో భారీగా కబ్జాలకు గురయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా చర్యల ద్వారా కబ్జాలను తొలగించి సుమారు ఇరవై వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను కాపాడిందని తెలిపారు.చెరువుల సుందరీకరణ, పార్కుల విముక్తి, రోడ్డు సైడ్ ఆక్రమణల తొలగింపు వంటి చర్యల ద్వారా ప్రజా ఆస్తులను తిరిగి ప్రజలకే అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.బండి రమేష్ గారి నాయకత్వంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా కూకట్‌పల్లి మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకుని వాస్తవాలను గుర్తించాలని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని హెచ్చరించారు.



# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునివ్వాలి

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి .. డాక్టర్ పిడమర్తి రవి




నేడు జహీరాబాద్ కు విచ్చేసిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి తెలంగాణ ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చి ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలం వెంటనే ఇయ్యాలని ఉద్యమకారులు ఏ రకంగా ఉద్యమించిన కూడా వారిని గుర్తించాలని ఉద్యమకారుల్లో ఉన్న కొన్ని రకాల సందేహాలను తీర్చినారు ఉద్యమకారులు కొంతమంది జైలుకు వెళ్లిన వారున్నారు కొంతమంది తరచుగా అరెస్టులకు గురైన వారు ఉన్నారు అలాంటి వారిని అందరిని కూడా గుర్తించి నియోజకవర్గాల వారీగా ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలం ను వెంటనే ఇవ్వాలని ఉద్యమకారుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడినారు ఈ సమావేశంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులు ఉపాధ్యాయులు రామచందర్ భీమ్ వంశీ రిటైర్డ్ తాసిల్దార్ గడ్డం జనార్ధన్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు పి.రాములు నేత ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి నారాయణరెడ్డి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మోహిన్ టి ఎల్ ఎఫ్ నాయకులు డా.మదిరే సిద్ధన్న న్యాయవాదికారదాసు పవన్ ఉపాధ్యాయులు సంజీవ్ గౌడ్ ఉపాధ్యాయులు జీవన్ ఉద్యమకారులు మహమ్మద్ ఇమ్రాన్ పేర్ల దశది అరవింద్ బాలు ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు పద్మ రమేష్ మొదలగు ఉద్యమకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జిల్లా స్థాయి సన్నాహక సమావేశం

తాండూరు పట్టణంలో ఈరోజు అనగా 01 జూలై 2026 ఉదయం 11 గంటలకు సమావేశం





ప్రారంభమై గంజి మార్గంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా పైన ఉన్న హాల్లో ఈ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గారు ఈ సమావేశం ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 250 గజాల ఇంటి స్థలం , గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు, గౌరవ వేతనం, రవాణా సదుపాయాలు, అయితే అంశాల గురించి చర్చించడం జరిగింది జూన్ 21న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో జరిగే కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఉపాధ్యక్షులు ఒంగొని శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఈడిగి సంజయ్ గౌడ్, ప్రకాష్ గౌడ్, జిలాని, శ్రీనివాస్, సుదర్శన్, తాండూర్ ఐక్యవేదిక అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, బంటారం బద్దేశ్వర్, కృష్ణ ముదిరాజ్, కేశవులు, ముజీబ్ ఖాన్, కాశీం పాషా , నాగేందర్, హేమంత్ కుమార్, వీరమని , తదితరులు తెలంగాణ ఉద్యమకారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# జూన్ 21న ఇందిరా పార్కులో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ.

"తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి"

తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు/ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి పరిగి పట్టణంలో ఈరోజు అనగా 01/06/2026 సోమవారం ఉదయం డాక్టర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో డాక్టర్ పిడమర్తిరవి గారు మరియు తెలంగాణ ఉద్యమకారులు అడ్వకేట్ ఆనంద్ గౌడ్,జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్,తెలంగాణ విద్యావంతుల వేదిక వెంకట్ రాములు సార్,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు,సిపిఐ నాయకులు పీర్మహమ్మద్,ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నక్క రమేష్ బాబు గార్ల చేతుల మీదుగా వాల్పోస్టర్ ఆవిష్కరించిన తరువాత ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అదేవిధంగా అర్హత గల ఉద్యమకారులకు పెన్షన్స్ మరియు నామినేటెడ్ పదవులలో మరియు పార్టీ పదవులలో అవకాశాలు కల్పించాలన్న డిమాండ్లతో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఎర్రగడ్డ పల్లి గోపాల్,ఓయూ జేఏసీ నాయకులు రహీం,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు





**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 01 (అన్వేషనేత్రం):**

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సూర్యాపేట నియోజకవర్గ వివిధ మండల నాయకులు గ్రామ సర్పంచులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానుల మధ్యలో సూర్యాపేట పట్టణంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో ,కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద మరియు ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పటేల్ రమేష్ రెడ్డి నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో అభిమానులు భారీ కేక్ కట్ చేసి బాణాసంచా సంబరాలు జరుపుకున్నారు. పటేల్ రమేష్ రెడ్డి ని గజమాలతో సత్కరించారు. పలువురు నాయకులు, ప్రముఖులు విచ్చేసి రమేష్ రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ , పలువురు నాయకులు, కౌన్సిలర్లు సూర్యాపేట సూర్యాపేట మండలం పెన్పాడి మండలం ఆత్మకూరు మండలం నుండి వివిధ గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# పటేల్ రమేష్ రెడ్డి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన టియూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా యూనిట్



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :01 (అన్వేషనేత్రం):**

తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఆధ్వర్యంలో సోమవారం రమేష్ రెడ్డి గారిని వారి నివాసంలో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ జర్నలిస్టులు షేక్ రషీద్, గుడిపూడి రామకృష్ణ, కందుకూరి యాదగిరి, దుర్గం బాలు,షేక్ జహీర్, రామచంద్ర రాజు, దుస్సా చంద్రశేఖర్, పోలోజు సందీప్, వెంకట్, మధు, శ్రీనివాస్,



# సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బెలిదే శ్రీనివాస్

## అర్ధరాత్రి వరకు కొనసాగిన ఎన్నికల లెక్కింపు

### హోరాహోరీ పోరులో ఆర్యవైశ్య ఎన్నికలు



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 01 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి ఎన్నికలు అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగాయి.. పట్టణ ప్రజలు తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. 2115 మంది ఓట్లను వేయడం జరిగింది... కౌంటింగ్ చాలా ఉత్కంఠ భరితంగా జరిగింది ..ఫలితాల కోసం ఆర్యవైశ్య నాయకులు అభిమానులు ఎంతో ఓపిగ్గా ఎదురు చూడటం జరిగింది.. ఆదివారం రాత్రి 11:30 వరకు ఓట్ల లెక్కింపు జరిగింది... బెలిదె శ్రీనివాసులు కు 928 ఓట్లు రాగా, కలకోట లక్ష్మయ్య కు 871 ఓట్లు వచ్చాయి. బెలిదె శ్రీనివాసులు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా 57 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆయనకు పలువురు ఆర్యవైశ్య నాయకులు అభిమానులు వ్యాపారవేత్తలు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు





**హైదరాబాద్/ నల్లగొండ, జూన్ 1(అన్వేషనేత్రం )**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత సోమవారం హైదరాబాద్‌లోని పెద్ద అంబర్‌పేట్ వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కైలాష్ నేత, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



### శ్రేయస్ అయ్యర్ సిస్టర్‌పై

# దారుణమైన ట్రోలింగ్..



మన దేశంలో క్రికెట్ అంటే ఒక ఎమోషన్, ఐపీఎల్ అంటే ఒక పండగ. కానీ ఈ మధ్య కాలంలో కొంతమంది నెటిజన్లు, క్రికెట్ లవర్స్ చూపిస్తున్న అతి సోషల్ మీడియాలో హద్దులు దాటుతోంది. గెలిస్తే ఆకాశానికి ఎత్తేయడం, ఓడిపోతే ప్లేయర్ల ఫ్యామిలీ మెంబర్స్‌ని టార్గెట్ చేయడం ఒక దారుణమైన ట్రెండ్‌గా మారిపోయింది. ఐపీఎల్ 2026 లీగ్ స్టేజ్ ముగిసేసరికి పంజాబ్ కింగ్స్ కేవలం ఒక్కటంటే ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ రేస్ నుండి తృటిలో తప్పుకుంది. ఈ ఓటమి తెచ్చిన ఫ్రస్ట్రేషన్‌ను కొంతమంది సోకాల్డ్ క్రికెట్ లవర్స్.. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సిస్టర్ శ్రేష్ఠ అయ్యర్‌పై చూపించడం మొదలుపెట్టారు. ఆమెను టార్గెట్ చేస్తూ దారుణమైన ట్రోలింగ్, పర్సనల్ అటాక్స్‌కు దిగారు. అసలు ఈ రచ్చ అంతా ఎక్కడ స్టార్ట్ అయిందంటే.. ఐపీఎల్ 2026 ఫస్ట్ హాఫ్‌లో పంజాబ్ కింగ్స్ దుమ్ము రేపింది. ఆడిన మొదటి ఏడు మ్యాచ్‌ల్లో ఆరు మ్యాచ్‌లు గెలిచి టేబుల్ టాప్‌లో దూసుకుపోయింది. ఆ టైమ్‌లోనే కోల్‌కతా నైట్ రైడర్స్ , పంజాబ్ కింగ్స్ మధ్య జరగాల్సిన ఒక మ్యాచ్ వర్షం వల్ల పూర్తిగా రద్దయింది. రూల్స్ ప్రకారం ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. ఆ సంతోషంలో శ్రేష్ఠ అయ్యర్ పంజాబ్ కింగ్స్ జెర్సీ వేసుకుని ఒక ఫన్నీ ఇన్‌స్టాగ్రామ్ రీల్ చేసింది. “మేం పంజాబీలం, మా మనసు చాలా పెద్దది.. అందుకే కేకేఆర్‌కు ఒక పాయింట్ గిఫ్ట్ ఇచ్చాం” అంటూ సరదాగా ఒక వీడియో పోస్ట్ చేసింది. అప్పట్లో కేకేఆర్ అభిమానులు సీరియస్ అవ్వడంతో ఆ వీడియోను డిలీట్ కూడా చేసింది. కానీ సీన్ కట్ చేస్తే.. సెకండ్ హాఫ్‌లో పంజాబ్ టీమ్ వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడిపోయి, సరిగ్గా అదే ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ రేస్ నుండి అవుట్ అయిపోయింది. ఇక అంతే.. నెటిజన్లు ఆ పాత వీడియోను మళ్లీ బయటకు తీసి, శ్రేష్ఠను ఘోరంగా ట్రోల్ చేయడం స్టార్ట్ చేశారు. ఈ ట్రోలింగ్ కేవలం సోషల్ మీడియా కామెంట్లు, మీమ్స్‌తో ఆగిపోలేదు. ఇన్‌స్టాగ్రామ్ దాటి ఆమె పర్సనల్ లైఫ్‌ను, ప్రొఫెషన్‌ను డిస్టర్బ్ చేసే వరకు వెళ్ళింది. కొందరు సైకో నెటిజన్లు ఏకంగా శ్రేష్ఠ పని చేసే ఆఫీస్‌కు ఫోన్ నెంబర్లు పట్టుకుని మరీ కాల్స్ చేయడం స్టార్ట్ చేశారు. ఆఫీస్ స్టాఫ్‌ను, అక్కడ చదువుకునే స్టూడెంట్స్‌ను, ఆమె ఫ్యామిలీని ఏ టైమ్ పడితే ఆ టైమ్‌లో ఫోన్లు చేసి అసభ్య పదజాలంతో తిడుతూ వేధించడం మొదలుపెట్టారు. ఒక చిన్న సరదా వీడియోకు ఇంతలా పర్సనల్ వేధింపులకు దిగడం టోటల్ క్రికెట్ అభిమానులకు ఒక మచ్చలా మారింది. ఈ దారుణమైన వేధింపులపై శ్రేష్ఠ అయ్యర్ అస్సలు తగ్గలేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో రెండు భాగాల వీడియోను రిలీజ్ చేస్తూ ట్రోలర్ల తాట తీసింది. “మిమ్మల్ని చూస్తే నాకు జాలేస్తోంది. నాపై కోపం ఉంటే నన్ను తిట్టండి, నా అకౌంట్లో కామెంట్ చేయండి. అంతేగానీ నేను పని చేసే ఆఫీస్‌కు ఫోన్లు చేసి, నా కొలీగ్స్‌ని, నా స్టూడెంట్స్‌ని, నా ఫ్యామిలీని తిడుతూ వేధించడం ఏంటి? ఆపండి ఈ సైకోయిజం!” అంటూ ఘాటుగా స్పందించింది. అలాగే, “నేను చేసిన రీల్ కేవలం ఫన్ కోసం చేసింది మాత్రమే. నా వెనుక ఎలాంటి బ్యాడ్ ఇంటెన్షన్స్ లేవు. నా తమ్ముడు కూడా ఒక ప్రొఫెషనల్ క్రికెటరే, కాబట్టి నాకు ప్రతి ప్లేయర్ అంటే రెస్పెక్ట్ ఉంది. నా తమ్ముడు గెలిచినా, ఓడినా నేను ఎప్పుడూ అతడికి సపోర్ట్‌గా నిలబడతా” అని బోల్డ్‌గా ఆన్సర్ ఇచ్చింది.



# చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్

### ఫ్రెంచ్ ఓపెన్‌లో నొవాక్ జకోవిచ్ శుభారంభం

సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అతడు మాజీ టెన్నిస్ ప్లేయర్ రోజర్ ఫెదరర్ ఆల్?టైమ్ రికార్డ్?ను బ్రేక్ చేశాడు. ప్రస్తుతం రోలాండ్ గారోస్ (ఫ్రెంచ్ ఓపెన్?) 2026లో ఆడుతున్నాడు. అయితే ఈ టోర్నీలో తొలి మ్యాచ్?లో బరిలోకి దిగడంతోనే నొవాక్? తన కెరీర్?లో అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. మే 24న ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభమైంది. ఈ టోర్నీలో తొలి రోజే నొవాక్ తన మొదటి పోరులో ఫ్రెంచ్ ఆటగాడు గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌ను ఢీ కొట్టాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# పెద్దిలో అప్పలసూరిగా జగపతిబాబు

అప్పలసూరిగా 'పెద్ది'లో తన నటనతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు నటుడు జగపతి బాబు . రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జగపతిబాబు తన కెరీర్ గురించి మాట్లాడారు. మన కష్టానికి తగిన ఫలితం కచ్చితంగా లభిస్తుందన్నారు. సినిమా రంగంలో ఉన్నంత ఆనందం నాకు ఇంక ఎందులోనూ కనిపించదు. ఇందులో ఏదైనా సాధ్యమవుతుంది. సహజంగా నా జీవితంలో ప్రతిదీ ఆలస్యంగా వస్తుంది. కెరీర్‌లో కూడా మొదట ప్లాప్‌ల నుంచి హిట్‌లకు వచ్చాను. అందుకే పరాజయాలను పెద్దగా పట్టించుకోను. ఏదో ఒకరోజు విజయం తప్పక వస్తుంది నమ్ముతా. జీవితం మన అంచనాలకు అందదు. తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. కానీ, ప్రతి ఒక్కరికి కష్టాలు కామన్‌గా ఉంటాయి. నేనూ ఎన్నో కష్టాలు పడ్డాను. ఇలా జరిగిందేంటని ఎప్పుడూ బాధపడలేదు. వాటి నుంచి ఏదో కొత్త పాఠం నేర్చుకున్నాను. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని ఎప్పుడూ నమ్ముతాను. బాధ వెనక సంతోషం కచ్చితంగా ఉంటుంది. నేను 2011 నుంచి 2013 వరకు ఎంతో బాధ అనుభవించా. దానికి తగిన సంతోషం ఇప్పుడు వచ్చింది. నా టైమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది అనుకుంటున్నా అని జగపతి బాబు అన్నారు. సినిమాల విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురి కాలేదని జగపతి బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఫ్యామిలీ ఇష్యూ కాకుండా ఇంకా దేనిని పెద్ద సమస్యగా తీసుకోనని అన్నారు. 'పెద్ది'లో తనకు, రామ్ చరణ్‌కు మధ్య ఉండే బంధం అందరికీ నచ్చుతుందన్నారు. చరణ్ అన్ని సినిమాలకు కష్టపడతారని.. ఈ చిత్రంలో శరీరాకృతిని మార్చుకోవడం కోసం మరింత ఎక్కువ శ్రమించారని చెప్పారు.

### దేవిశ్రీతో ప్రయాణం

# ముగిసినట్లేనా?

టాలీవుడ్ దర్శకుడు సుకుమార్– సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్య'తో మొదలైన వీరి ప్రయాణం 'రంగస్థలం', 'పుష్ప' వంటి ఇండస్ట్రీ హిట్స్ వరకు చేరి తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేసింది. సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ఇచ్చిన సంగీతం అనేక సందర్భాల్లో సినిమాకే హైలైట్‌గా నిలిచింది. అందుకే ఈ కాంబోకు అభిమానుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇప్పటివరకు తన సినీ కెరీర్‌లో సుకుమార్ పూర్తి స్థాయిలో దేవిశ్రీ ప్రసాద్‌తోనే ప్రయాణించడం విశేషం. వీరిద్దరి మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్, కథను సంగీతంతో మరింత ఎమోషనల్‌గా ఎలివేట్ చేసే తీరు ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంది. అయితే ఇటీవల కాలంలో ఈ క్రేజీ కాంబినేషన్‌కు బ్రేక్ పడే అవకాశాలున్నాయంటూ ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా 'పుష్ప–2' నిర్మాణ సమయంలో ఇద్దరి మధ్య కొన్ని విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు దేవిశ్రీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో సుకుమార్ పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే కొన్ని భాగాలకు ఇతర సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఆ బాధను ఆయన ఓ ఈవెంట్‌లో పరోక్షంగా వ్యక్తం చేశారనే చర్చ కూడా జరిగింది. ఇప్పుడు అదే చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని తీసుకోబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదే సమయంలో దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' సినిమాతో హీరోగా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతుండటం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. అంతేకాదు, పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి దేవిశ్రీ పూర్తి స్థాయిలో సంగీతం అందించలేకపోయారని, అందుకే ఆ బాధ్యతలను థమన్‌కు అప్పగించారనే ప్రచారం కూడా ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఒకప్పుడు వరుసగా దేవిశ్రీతో పనిచేసిన పలువురు స్టార్ దర్శకులు ఇప్పుడు ఇతర సంగీత దర్శకుల వైపు మొగ్గు చూపుతుండటంతో.. సుకుమార్ కూడా అదే దారిలో వెళ్తారా అనే ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రామ్ చరణ్ – సుకుమార్ సినిమా ఇంకా స్క్రిప్ట్ దశలోనే ఉందని సమాచారం. కథ పూర్తిగా సిద్ధం కాకముందే సంగీత దర్శకుడిని ఫైనల్ చేసే పరిస్థితి లేదని తెలుస్తోంది.



## జాసన్ సంజయ్ దర్శకుడిగా సిగ్మా

త
మిళనాడు సీఎం, తమిళగ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్ స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ మరియు లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434